# అభివృద్ధికి పట్టం కట్టండి

- ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్
- అర్వపల్లి మండలంలో ఎన్నికల ప్రచారం



కాసర్లపాడు ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

అర్వపల్లి, నవంబర్ 15 : తుంగతుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసినట్లు.. మరో మారు ఆశీర్వదించి అభివృద్ధికి పట్టం కట్టాలని బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ ప్రజలను కోరారు. బుధవారం మండలంలోని కాసర్లపహాడ్, కొమ్మాల, నాణ్యతండా, లోయపల్లి, కోడూరు, సూర్యానాయక్‌తండా, కోమటిపల్లి, తిమ్మాపురం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేల కోట్లతో తుంగతుర్తి నియోజక వర్గ రూపురేఖలు మార్చినట్లు తెలిపారు. ఆరు మండలాలకు కలిపి 95 వేల ఎకరాలకు కాళేశ్వరం జలాలు తీసుకువచ్చి రైతుల కాళ్లు కడిగినట్లు చెప్పారు. నియోజక వర్గంలో 50 వేల మందికి ఆసరా పెన్షన్లు, 95 వేల మందికి రైతు బంధు, రైతు బీమా, కల్యాణ లక్ష్మి, కేసీఆర్ కిట్ వంటి అనేక రకాల సంక్షేమ పథకాలను పార్టీలకతీతంగా అందించినట్లు వివరించారు. ఎన్నికల తర్వాత తెల్లరేషన్ కార్డుదారులకు సన్న బియ్యం, కేసీఆర్ బీమా, 400కే గ్యాస్ సిలిండర్ అందించడంతో పాటు గృహలక్ష్మి, బీసీ బంధు, దళిత బంధును అర్హులైన వారికి దశల వారీగా అందజేయనున్నట్లు వెల్లడించారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల పోలింగ్‌లో కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో తనను గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ గ్యారెంటీలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. ఒకప్పుడు కక్షలతో, రక్తపు మరకలతో రగిలిన నియోజక వర్గం నేడు బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రజలు ప్రశాంత వాతావరణం మధ్య జీవిస్తున్నట్లు చెప్పారు. అందుకు చిహ్నంగా కొమ్మాలలో ఎమ్మెల్యే శాంతి కపోతాన్ని ఎగురవేశారు. 3 గంటల కరెంట్ చాలన్న కాంగ్రెస్ పార్టీకి ఓటేద్దామా? లేక 24 గంటల కరెంట్ ఇస్తున్న సీఎం కేసీఆర్‌కు మద్దతు తెలుపుదామో రైతులు ఆలోచించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ మన్నె రేణుకాలక్ష్మీనర్సయ్యయాదవ్, జడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, వైస్ ఎంపీపీ మారిపెద్ది భవానీశ్రీనివాస్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి, ఎంపీటీసీ బొడ్డు భద్రమ్మ, గుండగాని సోమేశ్‌గౌడ్, రామలింగయ్య, మొరిశెట్టి ఉపేందర్, గ్రంథాలయ చైర్మన్ పి.యుగేంధర్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కాసర్లపహాడ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రజలు

## నేడు నూతనకల్ మండలంలో ఎమ్మెల్యే కిశోర్ ఎన్నికల ప్రచారం

నూతనకల్, నవంబర్ 15 : ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ గురువారం మండలంలో ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు మున్న మల్లయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని మాచనపల్లి, బిక్కుమళ్ల, పెదనెమిల, దిర్శనపల్లి, కొత్తతండా గ్రామాల్లో ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు.

## నల్లగొండ అసెంబ్లీ బరిలో 31 మంది

- ఐదుగురు అభ్యర్థులు నామినేషన్లు ఉపసంహరణ

నల్లగొండ, నవంబర్ 15: సాధారణ ఎన్నికల నేపథ్యంలో చేపట్టిన నామినేషన్ల ప్రక్రియ ఈ నెల 10న ముగియగా 13న స్రూటీనీ అనంతరం బుధవారం ఉపసంహరణలో నల్లగొండ నియోజక వర్గంలో ఐదుగురు అభ్యర్థులు తమ నామినేషన్లు పలు కారణాలతో ఉపసంహరించుకున్నారు . కాంగ్రెస్ నుంచి రెబల్‌గా నామినేషన్ వేసిన ఆ పార్టీ సీనియర్ నాయకుడు కొండేటి మల్లయ్యతో పాటు కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్వగ్రామమైన నార్కట్‌పల్లి మండలం బ్రాహ్మణ వెల్లెంల వాసి కోమటిరెడ్డి సాయితేజ రెడ్డి, స్వతంత్ర అభ్యర్థులు నంద దీపం వేణుమాధవ్, వడ్డెబోయిన సైదులు, రేఖలు సైదులు బుధవారం స్థానిక రిటర్నింగ్ కార్యాలయంలో ఫామ్ 6 ద్వారా నామినేషన్లు ఉపసంహరించుకున్నారు. నియోజక వర్గంలో మొత్తం 39 మంది అభ్యర్థులు నామినేషన్లు వేయగా ఈ నెల 13న చేపట్టిన నామినేషన్ల పరిశీలనలో జన శంఖారావం నుంచి నామినేషన్ వేసిన జనగాం అంజయ్య, స్వతంత్ర అభ్యర్థులుగా నామినేషన్లు వేసిన గులామ్ సుభాని,కందిమల్ల నరేందర్‌రెడ్డి తిరస్కరించబడ్డాయి. మిగిలిన 36 మంది అభ్యర్థుల నామినేషన్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి అంగీకరించారు.

బుధవారం ఐదుగురు అభ్యర్థులు ఉపసంహరణ అనంతరం 31 మంది నల్లగొండ అసెంబ్లీ ఎన్నికల బరిలో ఉన్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అదికారి రవి ప్రకటించారు. వీరిలో ప్రధాన పార్టీలైన బీఆర్‌ఎస్ నుంచి కంచర్ల భూపాల్ రెడ్డి నామినేషన్ వేయగా సీపీఎం నుంచి ముదిరెడ్డి సుదాకర్ రెడ్డి, బీజేపీ నుంచి మాదగోని శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ నుంచి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి బరిలో ఉండగా మిగిలిన వారు ఆయా జాతీయ, ప్రాంతీయ పార్టీలతో పాటు స్వంతంత్ర అభ్యర్థులుగా బరిలో ఉన్నారు.

## నకిరేకల్ బరిలో 23 మంది అభ్యర్థులు

నకిరేకల్, నవంబర్ 15 : నకిరేకల్ అసెంబ్లీ స్థానానికి 33 మంది అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేయగా స్క్రూట్నీలో రెండు నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయని, 31 మంది అభ్యర్థుల్లో బుధవారం 8 మంది అభ్యర్థులు ఉపసంహరణ చేసుకోగా 23 మంది అభ్యర్థులు బరిలో ఉన్నట్లు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి పాటిల్ హేమంత్ కేశవ్ తెలిపారు. బరిలో 1. చిరుమర్తి లింగయ్య(భారత రాష్ట్ర సమితి (బీఆర్‌ఎస్), 2. బొజ్జ చినవెంకులు( సీపీఎం), 3. మేడి ప్రియదర్శిని (బీఎస్పీ), 4. వేముల వీరేశం( ఇండియన్ నేషనల్ కాంగ్రెస్(ఐఎన్‌సి) ), 5. మేడి సంతోష్‌కుమార్ (తెలంగాణ రిపబ్లికన్ పార్టీ), 6. నూనె వెంకటస్వామి( బహుజన లెఫ్ట్ పార్టీ), 7. యాతాకుల వెంకన్న (ధర్మ సమాజ్ పార్టీ), 8. నకిరేకంటి మొగులయ్య ( బీజేపీ), 9. పురం సంతోష్‌కుమార్ ( మన తెలంగాణ రాష్ట్ర సమైఖ్య పార్టీ), 10. ఊర వేణు (జన శంఖారావం పార్టీ), 11. పందిరి విజయ్ కుమార్( యుగ తులసి పార్టీ), 12. గంటెపాక స్వామి(స్వతంత్ర), 13. బోడ అశ్వినికుమార్( స్వతంత్ర), 14. బండారి రాజు( స్వతంత్ర), 15. కందుకూరి నరేశ్(స్వతంత్ర), 16. సింగపాక సురేశ్(స్వతంత్ర), 17. కట్ట శ్రీనివాస్ (స్వతంత్ర), 18.. చింతమల్ల రాంబాబు (స్వతంత్ర), 19. కొమ్ము శోభారాణి (స్వతంత్ర), 20. పణికెర లోకేశ్(స్వతంత్ర), 21. గంటెపాక సాయి(స్వతంత్ర), 22. మేడి నరేశ్( సోషల్ జస్టిస్ పార్టీ ఆఫ్ ఇండియా), 23. పి.మధు (స్వతంత్ర)లు ఉన్నట్లు ఆర్ఓ తెలిపారు. సహాయ రిటర్నింగ్ అధికారి గుగులోతు ప్రసాద్ నాయక్, ఎన్నికల సిబ్బంది ఉన్నారు.

## రామానుజాచార్యులు జీవితం ఆదర్శనీయం

- ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు

మిర్యాలగూడ, నవంబర్ 15: జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత దివంగత ముడుంబై రామానుజాచార్యులు జీవితం ఆదర్శనీయమని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. బుధవారం పట్టణంలోని బృందావన్‌గార్డెన్స్‌లో జరిగిన రామానుజాచార్యులు సంతాప సభలో ఎమ్మెల్యే పాల్గొని రామానుజాచార్యులు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ కుందూరు వీరకోటిరెడ్డి, బీఆర్‌ఎస్ నాయకుడు నల్లమోతు సిద్ధార్థ, లయన్స్‌క్లబ్ ప్రతినిధులు ఉన్నారు.



రామానుజాచార్యులు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు

## ఎమ్మెల్యే గాదరి కిశోర్‌ను మరోసారి గెలిపించాలి

- బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు అయితగోని వెంకన్నగౌడ్



శాలిగౌరారం: తుడిమిడిలో కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

శాలిగౌరారం, నవంబర్ 15 : ప్రజల సంక్షేమం కోసం పని చేసే ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌ను మరోసారి గెలిపించాలని కోరుతూ బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని మనిమద్దె, తుడిమిడి, అంబారిపేట, శాలిలింగోటం గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు అయితగోని వెంకన్నగౌడ్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ గత ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన ప్రతి పథకాన్ని అమలు చేశారని గుర్తు చేశారు. రైతు బంధు, రైతు బీమా, సీఎం కేసీఆర్ కిట్ లాంటి ఎన్నో సంక్షేమ పథకాలు కొనసాగాలంటే బీఆర్‌ఎస్ పార్టీ గెలిస్తేనే సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చాడ హతీశ్‌రెడ్డి, జడ్పీటీసీ ఎర్ర రణీలాయాదగిరి, తాళ్లూరి మురళి, కట్టా వెంకట్‌రెడ్డి, మామిడి సర్వయ్య, నూక కిరణ్‌కుమార్‌యాదవ్, గన్నపురెడ్డి లక్ష్మారెడ్డి, నాయకులు కంబాలపల్లి కృష్ణయాదవ్, గుజిలాల్ శేఖర్‌బాబు, సుల్తాన్ ఎల్లయ్య, దాసరి నథానియల్, లింగాల శ్రీను, అంకర్ల సత్తయ్య, దొంతూరి రామచంద్రు, చెలకాని కొమరయ్య, బీరం నర్సిరెడ్డి, పాక యాదయ్య, పాక రాములు, కుంభం రమేశ్, మహేశ్వరం వెంకన్న పాల్గొన్నారు.

## ఓట్ల కోసం కాంగ్రెస్ చేసే జిమ్మిక్కులను నమ్మొద్దు

- బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి

మోత్కూరు, నవంబర్ 15 : అధికారం కోసం కాంగ్రెస్ తహతహలాడుతున్నదని, ఓట్ల కోసం ఆ పార్టీ చేసే జిమ్మికులను ప్రజలు నమ్మొదని బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి అన్నారు. సంక్షేమానికి పాటు పడే బీఆర్‌ఎస్‌ను ప్రజలు మరోసారి ఆశీర్వదించాలని కోరారు. బుధవారం మోత్కూరు మండలం అనాజిపురంలో బీఆర్‌ఎస్ తుంగతుర్తి అభ్యర్థి, ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌కు మద్దతుగా ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదేండ్ల కాలంలో కాంగ్రెస్ నాయకులు ఏనాడు కూడా ప్రజల సమస్యలను పట్టించుకోలేదన్నారు. ఇప్పుడు ఎన్నికల్లో ఓట్ల కోసం అబద్ధపు ప్రచారాలు, ఆచరణలో సాధ్యం కానీ హామీలతో ప్రజలను మోసం చేయడం కోసం కుట్రలు చేస్తున్నట్లు తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా పని చేస్తున్న సీఎం కేసీఆర్ ప్రభుత్వం మరోసారి రావడం కోసం ప్రజలు కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు పొన్నెబోయిన రమేశ్, ఎఫ్‌ఎస్‌సీఎస్ చైర్మన్ కంచర్ల అశోక్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు సంతోశ్‌రెడ్డి, ధర్మేందర్‌రెడ్డి, సర్పంచ్ ఉప్పల లక్ష్మీయాదయ్య, శంకరయ్య పాల్గొన్నారు.



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న డీఎస్ఓ వెంకటేశ్వర్లు

## ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి : డీఎస్ఓ

మాడ్గులపల్లి, నవంబర్ 15 : ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని డీఎస్ఓ వెంకటేశ్వర్లు ఆదేశించారు. బుధవారం మండలంలోని ఆగామోత్కూర్, చిరుమర్తి, మాడ్గులపల్లి, బొమ్మకల్ గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు కాంటా వేసి మిల్లులకు తరలించాలని కోరారు. వానకాలం సీజన్‌లో 1.80లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి, ఇప్పటి వరకు రూ.47కోట్లు రైతుల ఖాతాల్లో జమా చేసినట్లు తెలిపారు. ఆయన వెంట డీటీసీఎస్ జావెద్, ఏపీఎం నిజామొద్దీన్ పాల్గొన్నారు.

## పీఆర్టీయూ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా భిక్షపతి

చిట్యాల, నవంబర్ 15 : పీఆర్టీయూ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా చిట్యాలకు చెందిన బాదం భిక్షపతిని ఈ నెల 14న నల్లగొండలో జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. భిక్షపతి ప్రస్తుతం సంఘం చిట్యాల మండలం గౌరవ అధ్యక్షులుగా కొనసాగుతున్నారు. ఈ సందర్భంగా భిక్షపతిని బుధవారం చిట్యాలలో పలువురు ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించి, అభినందనలు తెలిపారు. సంఘం మండల అధ్యక్షప్రధాన కార్యదర్శులు రేబల్లి శరత్, బండ విజయ్‌కుమార్ సన్మానించిన వారిలో ఉన్నారు.